Reg. No. 1118. దినపత్రికలలో.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Tuesday, 30-3-43 No. 316

ట్యునీసియా :

అఖండ బ్రిటిషు విజయము

మారెత్ దుర్గములనుండి జర్మనుల పలాయనము

లండను, మార్చి 29:—

అష్టమ బ్రిటిషుసైన్యము ఎల్ హమ్మా లో కాలుపెట్టినట్లు ఆల్జియర్సు రేడియో ప్రకటించినది. మారెత్ దుర్గములను చుట్టివేయు కార్యక్రమములో ఎల్ హమ్మా ఆక్రమణము ముఖ్యమైన భాగము. దుర్గములపై ఎముటినుండివచ్చి దెబ్బకొట్టుటకు బ్రిటిషు సేనాని మాంట్గామరీగారు మొదట యోచించిరి. కాని అది బహుప్రయాసతో కూడుకొన్న పనియని గ్రహించి కోటలపంక్తిని చుట్టివేయు ప్రయత్నమును కొనసాగించి కృతకృత్యులైరి. ఇందుకు పూనుకొన్న వారి సేన మట్మాటా కొండలనుండి బయలుదేరి ఇప్పుడు ఎల్ హమ్మా చేరుకొన్నది. బ్రిటిషు వారికి టాంకులు లారీలు విమానములు కాళ్ళబలసైన్యము సహాయము గానుండెను. మారెత్ లో జేసిన మట్మాటాలు వారివశమైనవి. 6 వేలమంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుపడిరి. ఎముటనుండి బ్రిటిషువారు వస్తారని శత్రువు సిద్ధముగానుంచిన సేనను, కోటలను చుట్టుకొని ముందుకు వచ్చుటకు అకస్మికముగా ఉపక్రమించిన బ్రిటిషు సేనను ఎదుర్కొనుటకుగాను వడివడిగా పంపవలసివచ్చెను. ఎల్ అలామీనులోను త్రిపోలీవద్దను శత్రువుపై సూటిగా దెబ్బకొట్టక దానిని సరిచేట్టించి ముందుకుసాగుఉపాయములన్నీ మాంట్గామరీగారు విజయమును శీఘ్రపురోగమనమును సాధించియుండిరి.

శత్రు పలాయనం

శత్రుసేన కోస్తాలోని గేబ్సు వంకకు పలాయనము మొదలుపెట్టెను. ఎల్ హమ్మా గేబ్సుకు 15 మైళ్లకన్న ఎక్కువదూరములోనుండదు. మారెత్ దుర్గములనుండి శత్రువు పారుకదిలి గేబ్సుకును షాటెల్ జెరిడ్ ఫెజ్జానరన్సుకును మధ్యగా నున్న పన్నిని ప్రదేశమునుండి ఉత్తర ట్యూనీసియాలోనికి పారిపోవుట కూహించుచున్నాడనుటలో సందేహములేదు.

శత్రువు గేబ్సును ఖాళీచేయవచ్చును

గేబ్సును అతను ఎక్కువకాలము నిలుపుకొనుట సూచనలు లేవు. పైగా గేబ్సును ఖాళీ చేయు సూచనలు పుష్కలముగా కనుపించుచున్నవి. ఇచ్చట జర్మనులు తమ విమానములు దిగు స్థలములనుపాడుచేయుచున్నారు. గేబ్సునుండి నిర్గమనమే వారి ఉద్దేశ్యమనుట కింతకన్న వేరే తార్కాణ అవసరము.

జర్మను తిరోగమనమునకు అమెరికనుల నిరోధము

ఎల్ గెట్టారునుండియు మెక్నాసీ నుండియు ఫాంమూకునుండియు కోస్తావరకు గల స్థలములను ఆక్రమించుచున్న అమెరికనులు, మారెత్ కోటలనుండి ఉత్తర ట్యూనీసియా లోనికి పారిపోకుండ జర్మనులకు అడ్డుతగిలెదరు. జర్మనులు ఉత్తర ట్యూనీసియా చేరుకొనుమార్గము ఈ కోస్తామీదుగానే పోవుచున్నది.

ఇటాలియను ప్రకటన

రోం, మార్చి 29:—

మారెత్ ప్రాంతమున బ్రిటిషుబలము లెక్కువగా వచ్చుటచేత తాము చాలా ముఖ్యస్థలములను ఖాళీ చేయవలసి వచ్చెనని ఇటాలియను ప్రకటనలో కలదు.

శత్రువు పారిపోవుచున్న దెందుకు?

లండను, మార్చి 29:—

బ్రిటిషువారు ఎల్ హమ్మాకును గేబ్సుకును మధ్యగల స్థలములను ముందుగా స్వాధీనపర్చుకొనినచో, మారెత్ కోటలలోనున్న జర్మను సైన్యము ఉత్తర ట్యూనీసియాపోయి వాన్ అర్నిం గారి సైన్యముతో కలసికొనుటకు వీలు తప్పిపోవును. బ్రిటిషువారు గేబ్సును పోకముందే, మారెత్ కోటలలోని శత్రుసేనలు గేబ్సువంకకు పరువుపెట్టుటకు ఈ భయమే కారణము. శత్రుసేన ఉత్తర ట్యూనీసియా చేరుకొనువరకు, ఎల్ హమ్మా గేబ్సు మధ్య ప్రదేశమున కొంత శత్రుసేన బ్రిటిషు సైన్యముతో పోరుచుండవలెను. లేకున్న బ్రిటిషు సైన్యము అమాంతముగా పారిపోవు జర్మనుసేనను యావత్తును నిర్మూలన మొనర్చును. హమ్మా గేబ్సుల మధ్య యుద్ధము శత్రువుకు విశేషమగు నైతికనష్టము టాంకుల నష్టము కలిగించి తీరును. దక్షిణమునుండి తరుముకొని వచ్చు అష్టమ బ్రిటిషుసైన్యము బారినుండి చచ్చి చెడి కొంత జర్మనుసేన బయటపడినను ఆ సేనకు, పైన తెలిపినట్లు అమెరికనుసేనలవల్ల విరోధములుతప్పవు. ఉత్తరట్యూనీసియానుండి అలెగ్జాండరుగారి ప్రథమ బ్రిటిషు సైన్యము కూడ వచ్చి మరికొన్ని బాధలు కల్పించవచ్చును. కనుక ఎల్ అలామీనునుండి తప్పించుకొని పోయినంత జర్మను సేనయైనను ఇచ్చట తప్పించుకొనగలుగుట సంశయాస్పదమే.

గేబ్సు వైపు విత్రయుద్ధనావల ఫిరంగిగుండ్లు

బ్రిత్రయుద్ధనావలి యుద్ధనౌకలు గేబ్సురేవుపై ఫిరంగిగుండ్లు కురిపించెను.

(పేజీ 8 చూడుడు)

LET THE FLAME OF FAITH BURN BRIGHTLY

చరిత్రలో ఒక పుట చివరగాని సంవత్సరాంతము వగైరా "సమాప్తము" అని తెలుపవీలులేదు. ఒక అధ్యాయముయొక్క అంతము తదుపరి అధ్యాయమునకు ప్రారంభమునను. అటులనే ఒక సంవత్సరముయొక్క తుది మరుసటిసంవత్సరమునకు ఆదిగా పరిణమించును. ఈ 1943 వ సంవత్సరము ఆరంభమున నున్న మనము ఆలోచించినచో అనంకమైన భవిష్యత్తు గోచరించును. ధైర్యస్థైర్యములకు, కష్ట నిష్ఠూరములకు, త్యాగములకు మనము సిద్ధముగా నుండవలెనని విశదమగును. గడచిన సంవత్సరాంకములను సింహావలోకన చేయనిచో, అవి కాలుచేఘములతో క్రమ్ముకొనియున్నట్లు గ్రహింపగలము. ఎంతోమంది ప్రజలు కష్టముల నెదుర్కొనిరి. యోధాగ్రేసరులు వీరస్వర్గ మలంకరించిరి. మన భవిష్యత్తుకొరకు యీ సంగ్రామ యజ్ఞమున వారి ఆసువులు ఆహుతియయ్యెను. వారి త్యాగము, ధైర్యసాహసములు ఇప్పుడిప్పుడు చిగురించుచున్న మన విజయలక్ష్మికి కర్పూరనీరాజనములు. వారి రక్తముతో సాధించిన ఫలమును మనము జారవిడువగూడదు. విజయోన్ముఖులమై చనుచున్న నీతరుణమున, మన విశ్వాసజ్యోతి అఖండముగా వెలుగుచునే యుండవలెను. గడచినదానికి కృతజ్ఞులమై, వర్తమానమున ధైర్యము వహించి, భవిష్యత్తునందు పూర్ణవిశ్వాసముకలిగి, మానవులహృదయ సీమలనుండి విచారము పటాపంచలై పోయి, అన్నిజాతులకు, సర్వజనులకు శాంతి చేకూరుటకు మన నిత్యనిధులను మనము పెరవేర్చుచుందుము గాక.

సన్ లైఫ్ అష్యూరెన్సు కంపెనీ ఆఫ్ కెనడా వారి 72 వ వార్షిక నివేదికకొరకు.

SUN LIFE OF CANADA
INCORPORATED IN CANADA IN 1865 AS A LIMITED COMPANY
SAVE WISELY TODAY — FOR TOMORROW

H. MECHAN, Branch Manager,
SUN LIFE ASSURANCE COMPANY OF CANADA,
DARE HOUSE, Parry's Corner, Madras.

బెంగాలు గవర్నరు ఒత్తిడి

హక్ రాజీనామా వివరాలు

కలకత్తా, మార్చి 29:—

బెంగాలుప్రధాని హక్ గారు రాజీనామా నిచ్చుటచేత సమష్టి బాధ్యతాసూత్ర మనుసరించి యితర మంత్రులుకూడా తమపదవులు గోల్పోయి రని యు, మళ్లీ కొత్త మంత్రివర్గ మేర్పడినగాని అసెంబ్లీ పనిచేయ వీలులేదనే అభిప్రాయంతో అసెంబ్లీ స్పీకరు బెంగాలు అసెంబ్లీని 15 రోజులవరకు వాయిదా వేసెను. సాధారణముగా మార్చి 31 వ తేదీలోగా 1943-44 వ ॥ బడ్జెటు ఆమోదించవలెను. కాని యిపుడు అసెంబ్లీ వాయిదా వేయబడుటవల్ల బడ్జెటు ఆమోదింపవీలులేకున్నది.

కాంగ్రెసు పార్టినాయకుని ప్రశ్న

బెంగాలు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీనాయకుడు శ్రీ కిరణ్ శంకరరాయ్ గారు ప్రధాన మంత్రి రాజీనామా నిచ్చినట్లు నగరంలో వదంతి వ్యాపించినసంగతి నిజమే నాయనియు ప్రధాని ఏకారణమువల్ల రాజీనామానిచ్చినది, ప్రధాని రాజీనామానిచ్చుటవల్ల మంత్రివర్గమంతా రాజీనామానిచ్చినట్లు అర్థమునాయనియు అసెంబ్లీలో ప్రశ్నించి.

హక్ గారి ప్రకటన

తన రాజీనామావిషయమున్ బెంగాలు అసెంబ్లీలో హక్ గారు యీక్రింది విధముగా ప్రకటన గావించిరి. — నా రాజీనామాగూర్చి యేవిషయము తెలుప నాపనున్న దేకపోయినను కాంగ్రెసుపార్టీ నాయకుడు అడిగినందున రాజీనామా ఉద్దేశము గూర్చి మా చారమును సభవారికి తెలుపుట నా కర్తవ్యమని భావిస్తున్నాను.

గవర్నరుతో సంభాషణ

"గవర్నరుగారు నన్ను నిన్నరాత్రి పిలిపించిన సంగతి వాస్తవమే. నేను రాత్రి 7-30 నుండి 9 గంటలవరకు వారివద్దనుంటిని. జాతీయ మంత్రివర్గము స్థాపించేవిషయమై దీర్ఘసంభాషణ జరిగెను. ఈ సందర్భమున గావింపబడిన అనేక సూచనలలో కొన్ని ఆత్మగౌరవమునకు విరుద్ధమైన వగుటచే అంగీకరింపజాలనైతిని. అంతటనే నేను రాజీనామా నివ్వాలనిగవర్నరు సూచించెను. నా పార్టీ సభ్యులను యితర మంత్రులతో ఆలోచించకుండా ఆలా చేయజాలనని నేను చెప్పినాను. అందుకు గవర్నరు సమ్మతించలేదు. అపుడు నేనొక రాజీనామా లేఖను సంతకం చేయవలనిచెప్పెను. మరి యితర వివరాలేమీ యిపుడు నేను తెలుపలేను. ఈ రాత్రి నేను ఢిల్లీ పోవుచున్నాను. తిరిగి వచ్చిన మీదట మరొక ప్రకటన చేసెదను"

"జాతీయ మంత్రివర్గం త్వరలో ఏర్పడే అవకాశం కలిగేందుకు నేను రాజీనామా నివ్వాలనికోరి నా సంతకం తీసుకొన్న రాజీనామా లేఖను గవర్నరుగారు అంగీకరించినట్లు రాత్రి 10 గంటలపుడు నాకు వర్తమానం అందినది."

సభవారి విశ్వాసంకలదను నమ్మకం

"ఇంత జరిగినప్పటికిని అసెంబ్లీ అధిక సంఖ్యాక సభ్యుల విశ్వాసం నాకుకలదనియే నా నమ్మకం. గవర్నరు కోరినందున నేను రాజీనామా నిచ్చితిని. దానిని గవర్నరు అంగీకరించెను. అంతకుమించి యితర విషయాలు నేను యిపుడు మరేమి చెప్పజాలను.

క్యాబినెట్టు లేకపోవ్టే

మంత్రి వర్గమునకు సమష్టి బాధ్యత యుండే సూత్రము బట్టి తన రాజీనామాతోపాటు యితర మంత్రుల స్థానాలు కూడా పోగలదని ఒక ప్రశ్నకు బదులు హక్ గారు తెలిపిరి. వారు పేరుగా రాజీనామాలిస్తారో లేదో ఆ విషయము తనకు తెలియదనియు, తన మట్టుకు తాను రాజీనామా నిచ్చినట్లును అయ్యది అంగీకరింపబడినట్లును తెలిపిరి.

రాజీనామాలేఖ సిద్ధంగా వుండెనా?

ఒక లైపుచేసిన రాజీనామా లేఖ మీ సంతకానికిగాను ప్రభుత్వభవనంలో సిద్ధముగానుంచబడియుండెనా? యని డా॥ సన్యాల్ గారు హక్ గారిని అడిగిరి. హక్ గారు ఔనని చెప్పగా మంత్రివర్గపక్షం కాంగ్రెసు సభ్యులనుండి సిగ్గు సిగ్గని కేకలు బయల్దేరెను.

గవర్నరు మారవలెను

ఇట్టి సందర్భమున గవర్నరు సర్ హెర్బర్టుగారిని మార్చివేయాలనుటే అసెంబ్లీ అభిప్రాయమని డా॥ సన్యాలుగారు పలికిరి. (వినుడువినుడను కేకలు).

రాజీనామావల్ల కలిగిన పరిస్థితిని మంత్రి వర్గ సమిష్టి బాధ్యత విషయమును మొదట నిర్ణయించుట అవసరమని స్పీకరు అనెను.

మంత్రివర్గమంతటికి సమష్టిబాధ్యతకలదని యే హక్ గారు తెలిపిన కారణమున మంత్రి వర్గం వ్యవహరింపజాలనందున మళ్లీ కొత్త మంత్రివర్గ మేర్పడేవరకు అసెంబ్లీని 15 రోజులకు స్పీకరు వాయిదా వేసెను.

ఇతర మంత్రులు యింకా రాజీనామా నివ్వలేదు

బెంగాలు అసెంబ్లీలో ముస్లిం లీగు పార్లమెంటరీ పార్టీ నాయకుడు ఖ్వాజా సర్ నాజిముద్దీన్ గారు డిప్యుటీ లీడరు హెచ్. యస్ సుహరవార్దీగారు, శ్రీ పి. యస్. బానర్జీ, శ్రీ సంతోష్ కుమార్ బాసు గార్లు (హక్ క్యాబినెటులో మంత్రులు) గవర్నరుతో సంప్రదించిరి.

ఈవాళ సాయంత్రం వరకు యితర మంత్రులనుండి యింకా రాజీనామాలు అందలేదు.

ప్రధాన మంత్రి రాజీనామా నిచ్చిన కారణమున యితరమంత్రులు కూడా తమ స్థానాలు గోల్పోయినట్లు స్పీకరు నిర్ణయ మొసగియున్నాడు.

ఫజులులో హక్ గారు మళ్లీ గవర్నరును చూచిరి

ఫజులుల్ హక్ గారు మళ్లీ గవర్నరును యీ సాయంత్రం 7-30 గంటలకు చూచి మాట్లాడిరి.

పొగాకు ఎక్సైజ్ బిల్లు

స్టేట్ కౌన్సిలు ఆమోదము

న్యూఢిల్లీ, మార్చి 29:—

పొగాకు ఎక్సైజ్ బిల్లును, వనస్పతి ఎక్సైజ్ బిల్లును స్టేట్ కౌన్సిలువారు నేడు వోటులేకుండ అంగీకరించిరి.

పొగాకు బిల్లును విచారింపవలెనను ప్రతిపాదనముపై వోటు గైకొనవలెనని ప్రతిపక్ష వర్గమువారు కోరగా వోట్లు గైకొనబడెను. 21-11 వోట్లచే ప్రతిపక్షవర్గమువారు ఓడిపోయిరి.

పొగాకు బిల్లువై చర్చ

పొగాకుజీవిక కవసరమగు వస్తువుకాదని ఆర్థికశాఖ కార్యదర్శి చెప్పినమాట నిజము కాదనియు, ప్రస్తుత సమయమున జీవిక కవసరమగు వస్తువులలో పొగాకు ప్రాముఖ్యము వహించుచున్నదని నర్పసమయమున ప్రతిపక్ష వర్గసభ్యులు చెప్పిరి.

పొగాకు పండించువారి బాధ్యతను వౌచ్చును

ఈ క్రింది కారణములవల్ల ప్రతిపక్షమువారు బిల్లును ప్రతిఘటించిరి:—

ఈ బిల్లు మూలకముగా పొగాకునుపరోక్షించు నీ ప్రజల భారమునితీసియించుటమాత్రమేగాక, పొగాకు పండించువారిపై నూనె యెక్కువబాధ్యతలు మోపబడును. పొగాకు పైరుపేయుటలో గల యిబ్బందులకు, కష్టములకు భయపడి నిరక్షరాస్యులను రయితులు పొగాకు వేయుట మానవచ్చును. నొప్పపెట్టుబడిదార్లు మాత్రమే పొగాకు వేసెదరు. చిన్న రయితులు వేయరు. వ్యవసాయము రాష్ట్రీయశాఖయగుటచే బిల్లు క్రమమైనదికాదు.

మున్సిపలిటీలు సభ్యులవెఖరి

దేశపరిపాలనమునందు తమకు పాలుపంచుకోవుటచే తాము పన్నులువిధించు ప్రతి బిల్లుకు ప్రతికూలముగా వోటు చేసెదమని ముస్లిము లీగు పక్షమున హుస్సేన్ ఇమామ్ గారు చెప్పిరి.

పండిత గోవిందజీ, రాజా యాదవరాజదత్త సింగు, మౌల్వీ, కలికర్, ముహమ్మద్ హుస్సేన్, అబావుల్లాఖాను, ఎస్. ఎస్. మెహతా గారలు బిల్లును ప్రతిఘటించిరి.

ప్రభుత్వ సభ్యుల ప్రత్యుత్తరము

బిల్లు క్రమమైనదనియు, రాష్ట్రీయుల అభిప్రాయములకు భంగము కలిగింపదనియు లెజిస్లేటివ్ డిపార్టుమెంటు సహాయ కార్యదర్శి చెప్పుచు, భారతదేశరాజ్యాంగ విధానము వంటిదేయగు కనడారాజ్యాంగము మరియు సుప్రసిద్ధ ప్రామాణిక డొకటు గ్రాహ్యమగు పుస్తకములనుతెలిపెను.

సెంట్రల్ ఎక్సైజ్ డైరెక్టరు హరీగ్రీవ్ స్మిత్ గారు చర్చకు ప్రత్యుత్తరమొసంగుచు, లైసెన్సులిచ్చు పద్ధతిని, రిటర్నులు పంపు పద్ధతినివివరించి, పొగాకు పండించువారిని శిక్షకుమున కాకర్షింప ప్రభుత్వమువారు యోచించుచున్నారనియు, రయితులకు నష్టములేకుండ నిబంధనలు అమలుచేయబడునరియు, బిల్లువల్ల రయితులకు త్వరలోనే లాభముకలుగుననియు చెప్పెను.

వనస్పతిబిల్లు

సభవారు వనస్పతి ఎక్సైజ్ బిల్లునుగూడ వోటులేకుండ ఆమోదించిరి.

సభ రేపటివరకు ఆపుచేయబడెను.

రాజప్రతినిధి కార్యవర్గము

రాజప్రతినిధి కార్యవర్గసభను సంపూర్ణముగా భారతీయులచేతు గావింపవలెనని యిటీవల కెనడాలో సమావేశమైన పెసిఫిక్ రిలేషన్సు సభవారు సలహానిచ్చినమాట వాస్తవమేనా? వాస్తవమనుచో ఈ సలహాను అమలుపరుచుట కెట్టి చర్యలు గైకొనబడెను? అని రాజా యువరాజ దత్తాసింగు గారు ప్రశ్నింపగా 'అసభ కార్యక్రమము పరమరహస్యము. అందువిషయమై ప్రభుత్వమువారేమియు బయటపెట్టజాలరు' అని సర్ సుహ్రావర్దీ గారు చెప్పిరి.

విద్యార్థులకు వైమానిక శిక్షణము

ఇండియన్ ఎయిర్ ట్రేయినింగ్ కోరునను యింకా నాల్గు విశ్వవిద్యాలయములలో ప్రవేశపెట్టు విషయమై ప్రభుత్వము నాలోచించుచున్నారనియు, ఈ నాల్గు విశ్వవిద్యాలయములలో పంజాబు విశ్వవిద్యాలయము మొకటనియు ప్రశ్నోత్తరముల సమయమున సహాయ సర్వసేనాధిపతి చెప్పెను. పాట్నా విశ్వవిద్యాలయ మిందులో చేరలేదనియు, మద్రాసు విశ్వవిద్యాలయమువారి ఆమోదము యింకను పొందబడలేదనియు ఆయన చెప్పెను.

స్టాలెన్గ్రాడ్ మార్గమున సోవియటు పురోగమనం

డానెట్స్నదీ దాటుటకు జర్మనుల వృథాప్రయత్నము

మాస్కో, మార్చి 29:—

మంచుగడ్డలు కరిగి నేల జలమయముతో నిండియున్నను రష్యనులు స్టాలెన్గ్రాడ్ నగరమువంకకు మరికొంతదూరము త్రోసికొని రాగలిగిరి. బియలీకి దక్షిణమున మరి మూడు స్థలములు వారికి స్వాధీనమయ్యెను. జర్మనుల తిరుగుదాడి ఫలప్రదమగుకాలేదు.

యూక్రేను రంగం

యూక్రేనులో చుసుయేవు బ్రియల్గరాడు లకద్ద డానెట్జునదిని దాటుటకు శత్రువు చాలా పాటుపడెను. కాని అతనిశ్రమ వీటిబోయెను. ఒకచోట మాత్రము మొదట జర్మను సేన అట్టహాసముగా రష్యనుసేనలో సందుచేసికొనెను గాని రష్యనులు వెనుకకుతగ్గి రెండుపాయలుగా ముందుకువచ్చి ఈ జర్మనుసేనను చుట్టుముట్టి హతముచేసిరి.

సోవియటు వైమానికుల ప్రతాపము

పల్లెలపైనను పట్టణములపైనను బాంబులు వేయుటకువచ్చు జర్మను వైమానికులకు రష్యను వైమానికులు తగినరీతిగా జవాబు చెప్పుచున్నారు.

అమెరికాలో యీడెను సంభాషణలు

వాషింగటను, మార్చి 29:—

అమెరికా ప్రెసిడెంటు రూజ్ వెల్టుగారితో బ్రిటిషు విదేశాంగ మంత్రియగు యీడెనుగారు వాషింగటనునగరంలో నేడు సోమవారం విందారగించిరి.

అమెరికాలోనున్న చైనా రాయబారియగు సూంగుగారితోను లండనులోని చైనా రాయబారియగు వెల్లింగుటను గారితోను అమెరికాలోని రష్యను రాయబారియగు లిట్వినాపుగారితోను కూడా యీడెను గారు సంభాషించెదరు.

అనుమతి నిరాకరణ

బొంబాయి, మార్చి 29:—

గాంధిగారిని చూచుటకై డా॥ బిదనుచంద్రరాయి గారు బొంబాయి ప్రభుత్వమునకు తెలిపిన కోరిక నిరాకరింపబడెనని తెలియుచున్నది. (అ. వె.)

రాజప్రతినిధి నిరాకరించిన!

నాయకు లేమి చేయుదురు?

(మా ప్రత్యేకవిలేఖరి)

ఢిల్లీ, మార్చి 29:—

ఈవాళ విలేఖరులు ఢిల్లీలో సి. రాజగోపాలాచారిగారి బసకు వెళ్లిచూడగా వారు చాలానిరుత్సాహంగా వున్నట్లు కనపడ్డారు. "నాకు మనసేమీ బాగాలేదు. మీరు నన్నేమీ అడగవద్దండి" అని రాజగోపాలాచారిగారు మాతో చెప్పారు.

సర్ సప్రూగారికి చాలా జబ్బుగా వుందని అలహాబాదునుంచి సి. ఆర్. గారికి వుత్తరం వచ్చింది. అలహాబాదునుంచి వైయిసులో ఢిల్లీకి రాదగినస్థితిలో, సర్ సప్రూగారిప్పుడు లేరు. అని యీ వుత్తరంలోవుంది. అందువల్లనే సి. ఆర్. గారికి చాలా నిరుత్సాహం కలిగింది. సర్ సప్రూగారిని ముందుపెట్టుకొని తక్కిన నాయకులు రాజప్రతినిధితో మాట్లాడాలని సి. ఆర్. గారు కోరుకున్నారు. అలాగు జరగడానికి యిప్పుడు వీలులేకుండా పోయింది.

1 వ తేది సాయంకాలం

సర్ సప్రూగారు సి. ఆర్. గారికి వక వుత్తరాన్ని పంపారు. సి. ఆర్. గారు దాన్ని రాజప్రతినిధికి పంపారు.

ఏప్రిలునెల మొదటి తేదీ గురువారంనాడు నాయకులు రాజప్రతినిధితో మాట్లాడుతారు. బొంబాయిలో నాయకులుచేసిన ప్రకటనలోని అంశాలనే యింకా విపులంగా యీ మెమోరాండంలో వ్రాశారు. వీరిలో కొందరు నాయకులు గాంధిగారితో మాట్లాడడానికి అనుమతినియ్యవలెనని వీరు దీనిలో రాజప్రతినిధినికోరారు.

"మెమోరాండంలోని సంగతులను నేనే నిప్పుడు వెల్లడిచేయడానికి వీల్లేదు" అని సి. ఆర్ గారన్నారు. నలుగురు మాత్రమే తన వద్దకు రావాలని రాజప్రతినిధి కోరుకున్నాడని కార్యదర్శి సర్ సప్రూగారికి వ్రాశారు. గనక హెచ్చుమంది నాయకులు రాజప్రతినిధివద్దకు వెళ్లరు. గాని దేశంలో అన్నిపక్షాల వారున్నూ కూడా వీరికోరికను ఆమోదించారన్న విషయం నిస్సంశయంగా స్థిరపడేందుకు ప్రతినిధివర్గంలో అన్నివర్గాల ప్రతినిధులున్నూ కూడా వుండేలాగు వీరు యేర్పాటు చేశారు. అన్నివర్గాలనాయకులున్నూ కలసి గాంధిగారితో మాట్లాడాలనికూడా వీరు నిశ్చయించారు.

ప్రతినిధుల పేర్లు

సి. రాజగోపాలాచారి, సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసు, పండిత హృదయనాథ కుంజ్రూ, ఎం. ఎస్. జోషీ, కే. ఎం. మున్షీ గార్లు అయిదుగురున్నూ ఏప్రిలునెల వకటవతేదీ గురువారంనాడు సాయంకాలం నాలుగుగంటలకు రాజప్రతినిధి భవనానికి వెళ్లి రాజప్రతినిధితో మాట్లాడుతారని తెలిసింది. సర్ సప్రూగారిప్పుడు యీ అనారోగ్యస్థితిలో రైలులో ప్రయాణం చెయ్యగూడదని డాక్టరులు నిష్కర్షగా చెప్పారు. గనుక సర్ సప్రూగారు ఢిల్లీరాలేకపోయారు గాని "అన్ని విషయాలలోను నేను మీతో పూర్తిగా యేకీభవిస్తున్నాను" అని సర్ సప్రూగారు ప్రతినిధివర్గమువారికి వ్రాశారని తెలిసింది.

రాజప్రతినిధి వప్పుకుంటాడా?

దీనికిమాత్రం రాజప్రతినిధి వప్పుకుంటాడా? అనే యిప్పుడు ఢిల్లీలోవున్న ప్రముఖులందరుకూడా ఆందోళనపడుతున్నారు. వప్పుకోడని చాలామంది అంటున్నారు.

రాజప్రతినిధితో నాయకులు సంభాషించిన వెంటనే యీ మెమోరాండంలోని సంగతులనన్నిటినీ నాయకులు వెల్లడిచేస్తారనిన్నీ ఇండియా దొరతనమువారు కూడా దీన్నిగురించి వక ప్రకటన చేస్తారనిన్నీ తెలిసింది.

(2 పేజీ చూడుడు)

ప్రకటన — ఎల్. జి.

ముడిపదార్థాలు, ప్యాకింగు సామానులధరలు యిప్పుడెలలకుంటి క్రమముగా పెరుగుచున్నా, మేము మాత్రం ఖరీదు హెచ్చించక మామూలుధరలకే ఉంచితిమి. కాని ప్రస్తుత పరిస్థితులవలన మేము ది 30-3-1943 తేదీనుంచి మా ఇంగువ ధరలను యీ క్రింది విధంగా తప్పనిసరిగా మార్చవలసివచ్చింది. నాణ్యంమాత్రం ఎప్పటివిధంగానే వుంటుంది.

ఒక్కపౌను రు. 2/-, అరపౌను రు. 1/-, పావుపౌను అ. 8-3, ఒక్కశేరు రు. 1-6, అర్ధశేరు అ. 11, పావుశేరు అ. 5-6, ఒక్కపలం అ. 2-9.

లాలాజీ గోధూ అండ్ కో., మద్రాసు.

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, కుతలనాటులవలనే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిచురుకుగా పనిచేసే ఔషధాహార మిది. మందుకూపకంగా యిది నరాలకుబానుచేసి, బలం పట్టించును. ఇంద్రియనష్టమును ఆపుతుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.

ఆరోగ్యానికి, దారుఢ్యానికి వెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ వెన్నెముకలో కలియు నరాలకు, మెదడుకు మంచి సుఖమిచ్చును.

శుక్రసంజీవన్

యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా నున్న వారందరికీ, సాధారణంగా, జీర్ణకోశ బాధలు వుంటూనేవుంటై. అందుకని శుక్రసంజీవన్ కంటేనూ అష్టాంగలవణ్ కూడ కొనుక్కోండి. అది త్వరలో గుణం కనిపిస్తుంది.

అధ్యక్షుడు—డాక్టర్ తోగిరి చంద్రశేఖర్, ఎం. బీ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) లోగడ చుల్లూరు కళాశాల రసాయనశాస్త్రోపాధ్యాయులు.

సాధన ఔషధాలయ — ఠక్కా.

ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.

బ్రాంచీలు, ఏజన్సీలు : ఇండియాలోను, విదేశాలలోను కలవు.

మద్రాసుబ్రాంచి:—17-ఏ, బ్రాడ్వే : : మైసూరుబ్రాంచి:—115, సంతపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, పైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు:

శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,

రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.

B S A-72.

అమ్మకము

స్టాక్ మార్కెట్ 16 ఎన్. హెచ్. పి. పోర్టబుల్ స్టీమ్ యింజను కొయిలరు ప్రస్తుతపు పరిస్థితిలో అమ్మబడును.

కృష్ణా మిల్సు,
ఆదోనీ. అండ్. ఎస్. ఎం. రైల్వే.

ఏలం అమ్మకము

కె. ఎస్. పి. తంగవేలుచెట్టి
యిన్‌సాల్వెన్సీ
ఐ. పి. నెం. 192 ఆఫ్ 1940

మద్రాసు, జార్జిటౌను, తంబుచెట్టి వీధియందలి నెం. 21వ్రాత ఇల్లు, స్థలము, ది 1943 సం॥ ఏప్రిల్ 12-వ తేదీ, సోమవారం సాయంత్రం గం. 5 కు మెసర్స్. ముర్రే అండ్ కో., ఆక్షనర్సు చే, సదరు అవరణలోనే యేలము చేయబడును.

ఇతర వివరములకు, ట్రస్టీల్ డీడ్లను పరీక్షించుకొనుటకు, మెసర్స్ ముర్రే అండ్ కో., ఆక్షనర్సు, నెం. 5, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసువారికి వ్రాసుకొనును.

టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లా బోర్డుమేనేజ మెంటులో నున్న అన్ని సత్రములకు 1943-44 సంవత్సరమునకు ఆహారవస్తువులు సప్లయినిమిత్తము సీలుచేయబడిన టెండర్లు 6-4-1943 వ తేదీ సాయంత్రం 5 గంటలలోపుగా జిల్లా బోర్డు ఆఫీసులో అందవలెను. టెండరు వరములు, ధరావతు కట్టవలసిన సొమ్ము మొదలైనా వివరములు జిల్లాబోర్డు ఆఫీసులో ఒకరూపాయి చెల్లించినచో దొరుకును.

కాకినాడ, 26-3-1943. } బి. బి. సర్వారాయుడు, ప్రెసిడెంటు, జిల్లాబోర్డు, తూర్పు గోదావరి

నోటీసు

మద్రాసు కార్పొరేషను

1919 మద్రాసు మునిసిపల్ చట్టము 4 లో 122 (1) 124 (3) సెక్షనులు ననుసరించి నోటీసు.

సవరణ చేయబడిన 1936 మద్రాసు సిటీ మునిసిపల్ చట్టములోని 122 (1) 124 (3) సెక్షనుల ననుసరించి, ఇందుమూలముగా తెలియపర్చుచు నేనను, సిటీలోనున్న ప్రతి సైకిళ్లు, రిక్షాలకును మునిసిపల్ ఆఫీసులో రిజిస్టరు శాఖలో ప్రతి బండికిని మునిసిపల్ నెంబరు అంటించవలెను. 1943-44 సం॥లోని అర్థసంవత్సరమునకు, సదరు సైకిళ్ళు బండ్లు వగైరాలకు యిప్పటి నుంచే లైసెన్సులు జారీచేయబడును.

మద్రాసుకార్పొరేషను, మద్రాసు, 29-3-1943. } బి. పుల్లారెడ్డి, కమీషనరు

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

ప్రకటన

మెంగుళూరులో ది 31-3-43 వ తేదీన యీ బ్యాంకుయొక్క బ్రాంచి స్థాపింపబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రెటరీ.

ఉచితము

నెలకు రు 775 లు సంపాదించుకొనండి

మీరు నెలకు రు 775 లు సంపాదించుకోవాలంటే మా రియల్ క్రైంచినోల్డు ఏజన్సీని తీసుకొనండి. 6 తులాల క్రైంచి గోల్డు, ఒక జత ఫాన్సీ గాజులు, ఒకజత జిగిపోసులు, త్రి తరకం ఉంగరాలు రెండు, కాంబిల్సుకు పంపబడును. ఈ చిత్రములు అక్షరజాలపు వస్తువులు లాను, ఏజన్సీమరకలు, ఉచితం. (2-85)

ALLIED TRADERS
P. B. 261, Lahore.

వివాహ జీవితము

కోల్పోయిన ధారుష్టిని తిరిగి సంపాదించుకొనాలని, ప్రతి మానవుడు, సృష్టి ఆరంభం నుండి కోర్కె మెండుగానున్నది. శరీరముయొక్క గ్రంథులకు నిర్గమశక్తినిచ్చుటకు "స్పెషల్ విక్యాల్" ముఖ్యమైనది. అది మనస్సుకు, నరములకు, రక్తనాళాలకు పటుత్వాన్ని కలిగించి, జీవనాడి స్థితిని, రక్తాన్ని వృద్ధిచేసి, జీర్ణశక్తినిచ్చి, మూత్రపిండాలకు బలం చేకూర్చును.

పెద్దసైజు రు. 50/- చిన్నసైజు రు. 12/8

హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు: NASH & ELLIS (9) PROSPECT CHAMBERS Annexe Fort, Bombay.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఫాల్గున బ॥ పంచదశి 1943 సం॥ మార్చి 31 బుధవారం

యా॥ ఏ ప 1-25 శ్ర రా 12-29 వర్జ్యం శేషం ఉ 7-21 మొ 4-45 కు.

బా॥ ద్వాదశి ఏప్రిల్ 1 గురువారం

సు॥ ఏ ప 11-4 ధ రా 10-56 వర్జ్యం తె 5-46 మొ.

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ ఫాల్గున బ॥ దశమి మంగళవారము

హక్కు నిర్గమనం

బెంగాలు ప్రధాని ఫజులుల్ హక్కు రాజీనామా పెట్టాడు బెంగాలు గవర్నరు దీన్ని చిత్తగించాడు. హక్కుగారు తమపదానికి రాజీనామా యివ్వడంలో వింత లేదు. ఆ రాజీనామా యివ్వవలసి వచ్చిన సందర్భాలుమాత్రం చాలా విచిత్రంగానూ, విడ్డూరంగానూ కన్పిస్తున్నవి. మిడ్నపూరు సంఘటనలకు పిమ్మట ఏనాడైతే ఆర్థికమంత్రి డాక్టరు శ్యామ్‌ప్రసాదముఖర్జీ తన పదవికి రాజీనామా యిచ్చి బయటికొచ్చేశాడో, ఆనాడే విశదమైంది బెంగాలుమంత్రివర్గంయొక్క ఆయుఃప్రమాణాన్నికవేళ్ల మీద లెక్కించవచ్చని. ఆదిమొదలు హక్కుగారు నానాతంటాలూ పడ్డారు యెత్తుబడిన మంత్రివర్గానికి సత్తా కలగజేదామని. ఇటు కాంగ్రెసునూ, జాతీయవర్గాలనూ, అటు జిన్నాగారినీ, ముస్లింలీగునూ అందరినీ తృప్తిపరుద్దామని చూశారు. తుదకెవ్వరినీ తృప్తిపరచలేక తమపదానికి తిలోదకా లిచ్చారు. నిర్ణీతమైన రాజకీయసిద్ధాంతాలుగానీ, ప్రజామోదం పడసిన, సౌష్ఠవమైన పరిపాలనావిధానాలు గానీ లేని మంత్రివర్గానికి ఎప్పుడో వొకప్పుడు ఇలాంటి పాటు తప్పదని బ్రహ్మమూహపంక్తులతో నొసట లిఖించేవున్నాడు. నేటి భారతరాజకీయాల నికృష్టస్థితికి మూలకారణమైన 'కమ్యూనల్ అవార్డు' క్రింద బెంగాలు శాసనసభలో ప్రజాశయప్రతికూలవర్గాలకు మితిలేని బల మేర్పడివుంది. భారతప్రజాశయాలతో ఏ మాత్రం సానుభూతిలేని పాశ్చాత్య సభ్యులు బెంగాలు శాసనసభలో ఒక బలమైనవర్గం. ఈవర్గం ఏవైపు తిరిగితే ఆవైపు మెగ్గుదల మూపించడం సహజం.

మిడ్నపూరు సంఘటనల విషయమై డాక్టరు శ్యామప్రసాద ముఖర్జీ, డా॥ సన్యాల్‌గార్లు ప్రభుత్వోద్యోగులు చేసిన 'అత్యాచారాల'ను కొన్నింటిని వెలిబుచ్చారు. స్వతంత్రమైన, నిష్పాక్షికమైన న్యాయసంఘాన్ని నియమించి, తీవ్రమైన ఈ ఆరోపణలను విచారించటానికి ప్రభుత్వంవారు నిశ్చయించినట్లు ప్రధాన మంత్రి ప్రకటించాడు. బెంగాలు ప్రభుత్వంలోని పర్మనెంటు సివిలు ఉద్యోగులకి నిర్ణయం నచ్చకపోవడంలో ఆశ్చర్యం లేదు. మంత్రివర్గంవారు చేసిన నిర్ణయం తమకు రుచించలేదని బడ్జెటు చర్చల్లో యూరోపియన్ వర్గనాయకుడు స్పష్టపరిచాడు. అది మొదలు పొగరాజుతూనేవుంది. జిన్నాగారికి పెదిమకుమించిన పల్లుగా వుండటంచేత, ఫజులుల్ హక్కును ఎలాగైనా పదభ్రష్టుణ్ణి చెయ్యవలెనని సమయంకోసం కనిపెట్టుకూచున్న ముస్లింలీగుపార్టీ వారికి మంచితరుణం లభించింది. అగ్నికి వాయువు తోడైంది. రెండు శక్తులూ కలిసినట్టుగా ఫజులుల్ హక్కుగారికి పదవీ పరిత్యాగం తప్ప గత్యంతరం లేకపోయింది. ఈ పరిస్థితుల్లో హక్కుగారు రాజీనామా పెట్టారంటే ఆశ్చర్యంలేదు; ఇంతకాలం వారాపదవిని అంటుకొనివుండగలగడమే ఆశ్చర్యం.

లాంఛనగా రాజీనామాపెట్టినా, ప్రజానికి హక్కుగారి పదవీవిరమణాన్ని రాజీనామా అనడానికి వీలు లేదు. ప్రధాని పదవిలో నుంచి హక్కుగారు బర్తరఫ్ చేయబడినట్టే అర్థం చేసుకోవాలి. 'రాజీనామా యివ్వవలసిందిగా గవర్నరుగారు నాచేత వొప్పించారు' అని ఫజులుల్ హక్కుగారు స్పష్టంగా ప్రకటించారు. ఈ 'వొప్పించడం' అన్న మాటకు అర్థం ఏమైవుండవచ్చునో ఫజులుల్ హక్కుగారు ఇంకోమారు చేస్తామన్న ప్రకటనలో మనకు విశదం కావచ్చు. తమ పార్టీసభ్యులతోను, తోటిమంత్రులతోను ఆలోచించటానికూడా సావకాశం యివ్వక, వెంటనే రాజీనామా యిచ్చి కడలవలసిందంటూ గవర్నరుగారనడంచేత తాము రాజీనామా లేఖమీద సంతకం పెట్టవలసివచ్చిందని హక్కుగారన్నారు. అంతే కాదు, తమ చేవ్రాలుకోసం రాజీనామాలేఖ వొకటి ముందుగానే టైపుచేసి, తయారుగా వుంచబడిందట! కూడా హక్కుగారు రంగీకరించారు. హక్కుగారు రాజీనామా సంతకంపెట్టి వెళ్లగానే, వారి రాజీనామా గవర్నరుగారిచే అంగీకరించబడినట్టు గవర్నరుగారి పుత్రరం ఆరాత్రి ఏడు గంటలకే హక్కుగారి యింటివద్ద అందజేయబడిందట! వీటన్నిటినీ యోచిస్తే హక్కుగారిని ఒక్క క్షణమైనా ప్రధానామాత్య పదవిలో వుంచటానికి అసంభవమైన పరిస్థితు లేర్పడ్డవని విశదమవుతూవుంది.

హక్కు మంత్రివర్గంపైన తేబడిన అభిశంసన తీర్మానాలు రెండూ వోడింపబడినవి. బెంగాలు కౌన్సిలులో ఆరుస్థానాలకూ కొత్తగా లీగు సభ్యులు ఎన్నకోబడినప్పటికీ తమకు మెజారిటీ వున్నదని హక్కుగారు ప్రకటించారు. అలాంటప్పుడు హక్కుగారిచేత అనిష్టంగా ఈ రాజీనామా నిప్పించడం ఎంతవరకు సబబూ? ఎంతవరకు శాస్త్రీయం? బెంగాలు ప్రభుత్వంలోని పర్మనెంటు ఉద్యోగుల ఆగ్రహాన్ని చూరగొంటటమే ఈ విపరీత పర్యవసానానికి ఫలితమని ఇంకువల్ల స్పష్టమవడం లేదూ?

హక్కుగారి 'రాజీనామా'కు, సింధు ప్రధానామాత్య పదవినుండి 'బర్తరఫ్' చేయబడిన అల్లాబక్షుగారి పురంతాన్కి రెంటికీ పేరులోమాత్రమే భేదం. నాడు అల్లాబక్షుగారి 'బర్తరఫు' వల్ల నేమి, నేడు హక్కుగారి 'రాజీనామా'వల్ల నేమి, రాష్ట్రప్రభుత్వాలకుగల స్వాతంత్ర్యం ఏమాత్రమో బాగుగా బోధపడింది. మొన్ననే భారతశాసనసభలో రాజకీయ నిర్బంధితుల తీర్మానానికి సమాధానం చెబుతూ హోం మెంబరు మాక్సువెల్‌గారు ప్రజాప్రతినిధి ప్రభుత్వాలుండే రాష్ట్రాలతో తాము ఏమాత్రం జోక్యం కలిగించుకోమన్నారు. రాష్ట్రప్రభుత్వాల అధికారం నామమాత్రమే ననటానికి ఇంతకంటే వేరే నిదర్శనం ఏమి కావాలె?

జపానుసేనల అపజయం

చుంకింగు, మార్చి 29:—

చైనా-బర్మా సరిహద్దులలో చైనాదక్షిణ భాగంలో ఉన్న యూనాను పరగణాలోనికి జపానుసేనలు బర్మాలోనుంచి వెళ్లి ప్రవేశించెను. అచట ఒక జపానుసైనిక దళము పూర్తిగా చైనావారిచే రూపుమాపబడెను.

హిందూస్త్రీల వారసత్వపు బిల్లు

భారత ఎసెంబ్లీలో ప్రతిఘటన

న్యూఢిల్లీ, మార్చి 29:—

వీలునామా వ్రాయకుండ చనిపోయిన వారి వారసత్వమునకు సంబంధించిన బిల్లును రెండు సభల సమష్టి ఉపసంఘమునకు పంపవలెనని సర్ సుల్తాన్ అహమ్మదుగారు ప్రతిపాదించియుండిన బిల్లుపై నేడు తిరిగి చర్చ ప్రారంభమయ్యెను.

యుద్ధానంతరమువరకు ఆపుచేయవలెను

పండిత నీలకంఠదాసుగారి బిల్లు చెప్పిరి:— యుద్ధము ముగియువరకు బిల్లుపై విచారణ ఆపుచేయవలెను. ఇట్టి బిల్లు కావలెనని భారతస్త్రీలు కోరుచున్నట్లు సాక్ష్యమేమియు లేదు. ప్రజాభిప్రాయమును కనుగొనుటలో అనుసరించిన పద్ధతులు గూఢంగా నుపయోగించినవి. బిల్లుకు ప్రతికూలముగానున్న నాయకులు, స్త్రీలలోను, పురుషులలోను చాలమంది కలరు. హిందూమహాసభాధ్యక్షుడును సదస్యులుగారు హిందూ మహిళాసంఘ అధ్యక్షురాలగు శ్రీమతి జానకీదేవీ మున్నగువారు బిల్లును కొంతకాలమువరకు ఆపుచేయవలెనని కోరిరి. దేశమునందలి రాజకీయ పరిస్థితులు అల్లకల్లోలముగా నుండుటచే బిల్లును సరిగా విచారించు నవకాశము ప్రజలకు లేకపోయినది. చాలకాలమువరకు రాష్ట్రములు స్థిరాస్తి విషయములో శాసనములు చేయుటకిలేకయుండవు శాసనసభలు లేని రాష్ట్రములు శాసనములుచేయుట ఘోరముగా నుండును.

దేశముఖ్‌గారి సమర్థనము

గోవిందదేశముఖ్‌గారిట్లు చెప్పిరి:— దేశముఖ్ ఆస్తు కావలసినుండియు కుమార్తెకు ఆస్తి హక్కులాంసంపు విషయం ఆలోచనలో నున్నది. కనుక ప్రజాభీప్రాయమును తగినంతగా విచారింపలేదని వాదింప వీలులేదు. ఇంకా కొందరి అభిప్రాయము కనుగొనవలసి యున్నను, సెలెక్టు కమిటీ సమావేశములలో పలకనుగొనవచ్చును. మనుస్మృతిపై నాధారపడువారు, అప్పటికి యిప్పటికి హిందూ సాంఘికవ్యవస్థలో నవేకమార్పులు కలిగినవనియు, ఒకసంఘము చైతన్య విశిష్టముగా నుండకూడదనియు యిట్టిమార్పు లవసరమనియు గ్రహింపవలెను. ఆస్తి చిన్నచిన్న ఖండములగునని బిల్లుకు ప్రతికూలముగా నున్నవారనుచున్నారు. కాని అట్లు జరగకుండ తగినశాసనము చేయవచ్చును.

పూర్వాచార పరాయణుల ప్రతినిధి ప్రతిఘటన

బిల్లుకు ప్రజాభిప్రాయమునకై పంపవలెనని కోరుచు పూర్వాచార పరాయణుల ప్రతినిధి బాబూ బైజనాథ్ బజోరియాగారిట్లు చెప్పిరి:—

సభ సమాప్తమగు సమయమున ఈబిల్లును ప్రతిపాదించుచున్నారు. బిల్లుపై ప్రజాభిప్రాయము పరిగ్రహింపబడలేదు. యుద్ధము ముగియువరకు బిల్లును ఆపుచేయవలెనని బెంగాల్ ప్రభుత్వమువారు అభిప్రాయము తెలిపిరి. శత్రుభయమేర్పడి యుండుటచేత ఖైబర్ ప్రజల సంఘవ్యవస్థలో గొప్పమార్పులు చేయు ఈ బిల్లును సరిగా విచారింప వీలుకలుగకున్నది. ఈబిల్లు వారికాలక్రింద మందుగని వంటిదిగా నున్నది. కేంద్రప్రభుత్వము శిథిలమగు స్థితిలో నుండెను. హిందువుల జీవితము కనిపెట్టియుండు జాతీయప్రభుత్వ మేర్పడువరకు ఆగదగును.

కుమార్తెకుగూడ ఆస్తిలో భాగమిచ్చువో అప్పచెల్లెండ్రను పోషించి, వివాహములు చేయు బాధ్యత సోదరులకు తొలగిపోవును. ఆడపిల్లలకు వివాహములు కావు, నిరాధారస్థితిలో నుందురు. భార్యాభర్తలు, ఒక కుమారుడు కుమార్తెగల కుటుంబమునకు 10 వేల ఆస్తియుండు ననుకొనుడు. మూడుతరములలో 2,966 రూపాయలఆస్తి మాత్రం కుమారుల సంతానమునకు మిగులును. చాలాస్థలములో 640 రూపాయల ఆస్తిమాత్రం మిగులును. తక్కినది కుమార్తెల సంతానమునకు సంక్రమించును. ఇది స్త్రీల యుగము గనుక పురుషులకు వారసత్వపు హక్కు లుండవనియు స్త్రీలకే వారసత్వపు హక్కు లుండుననియు శాసించుట యింతకంటే మేలు.

జమ్మదాసు మెహతాగారు

జమ్మదాసు మెహతాగారిట్లు చెప్పిరి:— పురుషుల స్త్రీలు సమానమను సిద్ధాంతమునే నంగీకరింతును కాని బిల్లును సరిగా విచారించు వ్యవధిలేకపోయెనని గుజరాత్ భేటియా స్త్రీ మండలినుండి నాకు విజ్ఞాపనవచ్చినది. భేటియాలు చాల ధనికులు. ఈ బిలు శాసనమగుటలో భేటియా స్త్రీలు లాభపడుదురు. ఇట్టి స్త్రీలే యింకా వ్యవధికోరుచున్నారు.

వాయిదాకై ముందుకు వెళ్లవలెను

న్యాయశాస్త్ర రీత్యా యిప్పుడు స్త్రీలకు హక్కులు లేకపోవచ్చును. కాని ఆచారము ననుసరించి స్త్రీలకు హక్కు లేర్పడినవి. సంతానములు తమ ఆడపిల్లలకు విశేషముగా స్త్రీధనము నొసంగుచుండిరి. కొన్ని సందర్భములలో కుమారులకు లభించు ఆస్తికంటేగూడ యెక్కువ స్త్రీధనము ఆడపిల్లలకు లభించుచుండెను. సంఘసంస్కర్తలు ఆవేశంతో ప్రవర్తింపరాదు. 10 ఏండ్ల క్రింద పెండ్లయిన మరునాడే ఒకడు భార్యను వదలిపెట్టి వెళ్లగా ఆ బాలిక మరల వివాహము చేసికొను హక్కుండవలెనను శాసనము నొక దానిని సంఘసంస్కర్తలు తయారుచేసిరి. నేనే బిల్లును ప్రతిపాదించితిని. ఒక భర్తయుండగా మరి యొకని వివాహమాడుచో పిల్లలకు వారసత్వపు హక్కు లుండవను విషయము గ్రహించితిరా? అని లెజిస్లేటివ్ డిపార్టుమెంటు కార్యదర్శి నన్నడిగెను. ఆనాటినుండియు నేను ఎక్కువ హెచ్చరికతో మెలంగ నారంభించితిని. హిందూవివాహపద్ధతులు ననుసరించి యొక్కడనో ఒకరికి అన్యాయము జరిగిన జరుగవచ్చును. మొత్తముమీద హిందూపద్ధతి యితర పద్ధతులకు తీసిపోదని చెప్పవచ్చును. ఎక్కడనో ఒకరికి అన్యాయము జరిగినందున పద్ధతినంతయు మార్చరాదు. రాష్ట్రములలో మరల స్వపరిపాలన మేర్పడువరకు రాష్ట్రీయ ప్రభుత్వములు యిందుకు సంబంధించిన అనుబంధశాసనములను చేయరాదు. సభ సమాప్తమయ్యెను.

మోటారు కార్ల పరిశ్రమ

భారతదేశములో మోటారుకారు భాగములను ఒక్కటొక్కటి సమావేశముచేసి మోటారు కార్లు నిర్మించు యేర్పాట్లను ప్రభుత్వమువారు చేయలేదని నియోగిగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు మాట్లాడునుగాలు నేడు ఎసెంబ్లీలో చెప్పిరి.

ట్యూనిషియా యుద్ధము

(1-వ పేజి తరువాయి)

శత్రుసేనల స్థితి

తోకమడతపెట్టి గేబ్సువంకకు జారుకొనుచున్న శత్రుసేనలు చిందరవందరయైనవనియు ఇక పోరజాలవనియు అనుకొనుటకు వీలులేదు. తమసేన లింకను బలవంతముగానే యున్నవి. కనుక వీటితో యుద్ధముజరిగిన తర్వాతగాని బ్రిటిషువారు గేబ్సులో అడుగుపెట్టజాలరు. బాంబులఫిరంగి సుండ్లు దెబ్బలవల్ల ధ్వంసమైన జర్మనుటాంకులు యుద్ధభూమిలో కుప్పగాపడియున్నవి.

హమ్మా యుద్ధవివరములు

బ్రిటిషువారు ఎల్‌హమ్మా చేరకముందు 10 మైళ్ల అగ్నేయమున వాడిఎల్ ఆసియాజూరద్ద భయంకరయుద్ధము తటస్థమయ్యెను. బ్రిటిషుకాల్బలము శత్రుసేనలను తోలివేయగా ఆసందుకుండ బ్రిటిషుటాంకులు దొరబడెను. ఇచ్చట రోమ్‌వాల్ అనచోటగల శత్రుదళములు నిర్మూలమైనవి. హమ్మాలోనున్న హేమాహేమీలగు శత్రుసైనికులు దెబ్బతిన్నట్లును గేబ్సువంకకు తిరోగమనము సాగించుచున్నట్లును అమెరికనరేడియో తెలియజేసెను.

జఫ్సా ప్రదేశము

మారెత్ ప్రాంతమున యుద్ధమిరీతిగా నుండగా ఇచ్చటికి వాయవ్యమున కొంతదూరమున జఫ్సాప్రదేశమున జఫ్సాకు ఆగ్నేయమున ఎల్‌గెట్టారునుండి ఒక అమెరికనీకసేన జెబెల్ మెనీ మీదుగా కోస్తాలోని గేబ్సుకు పోవుగోడును పట్టినది. 88 మిలిమిటర్ల ముఖరంధ్రములగల ఫిరంగులను జర్మనులు విరివిగా ఉపయోగించియు ఫలముగాంచలేదు.

యుద్ధశీతల మారెత్ కోటలప్రదేశము నుండి క్రమముగా ఇచ్చటికి మారుచున్నదని చెప్పవచ్చును.

టూనీసియా మధ్యభాగం

ట్యూనీసియా మధ్యభాగమున కైరూవాను వైపుగా పట్టుపడిన ఫ్రాంకోరాయుండి అమెరికను సైనికదళములు విజృంభించెను. 18 మైళ్లు ప్రయాణముచేసిన, కైరూవానును చేరుకొనగలవు.

ఉత్తర ట్యూనీసియా

ఉత్తర ట్యూనీసియాలో జెబెల్ అబియూదునుండి బయలుదేరిన ప్రథమ బ్రిటిషు సైన్యమునకు పురోగమనానుకూలమగు పరిస్థితి ఏర్పడినది. కాని సెజ్జెనేనువరకు వెంటనే శత్రువు వెనుకకు తగ్గునని అనుకొనుట పొరపాటు.

ఇచ్చట జోరున ప్రారంభమైన వర్షములవల్ల బ్రిటిషువారి సంరంభము కొంతవరకు తగ్గిపోయెను. కాని ఒక ముఖ్యమైనదేమంటే జంక్షనును వశపరచుకొన గలిగిరి. జెబెల్ అబియూదునుపట్ల బ్రిటిషువారికి చేకూరిన విజయమువల్ల బేజాలోని బ్రిటిషుసేనకును అపాయము తప్పెను.

జర్మనువార్త

మెర్క్నాసీకద్ద జర్మనుసైనిక పంక్తులలో అమెరికనులు జొరబడినట్లును, కైరూవను చేరుకొనుటకై అమెరికనులు క్రొత్తదాడి ప్రారంభించినట్లును, జర్మనురేడియోద్వారా వెల్లడియైనది.

రాజప్రతినిధి నిరాకరణం

(1 వ పేజి తరువాయి)

దేశంలో అంతటా ప్రతిఘటన

నాయకులు గాంధిగారిని చూడడానికి రాజప్రతినిధి అనుమతినీయకపోతే అటుతరువాత యీ నాయకులు యేం చెయ్యాలి? అనే విషయాన్ని గురించి ఢిల్లీలోవున్న నాయకులందరున్ను ఆలోచిస్తున్నారు.

"దేశంలో అసేతుహిమాలయమున్ను యావన్మంది ప్రజలున్ను యేకీభవించి వెనక స్వరాజ్యపార్టీవారు జరిపిన రీతిగానే జాతీయమైన ప్రతిఘటనం జరపవలెను" అని అసెంబ్లీలో సర్ చందావర్కరుగారున్ను స్టేటు కౌన్సిలులో హెచ్. ఎన్. కుంజ్రూగారున్ను సూచించారు. ఈ సూచనను ఢిల్లీలో వున్న రాజకీయ నాయకులందరూ కూడా ఆమోదిస్తున్నారు.

పార్లమెంటుసభలో చర్చ

లేపో యెలుండో లండనులో పార్లమెంటు ప్రజాసభలో యిండియాసమస్యపై చర్చ జరుగుతుంది. ఆ సభలో యిండియా మంత్రి యిండియా విషయంలో దొరతనవారవలంబిస్తున్న పద్ధతిగురించి వివరంగా మాట్లాడుతాడని సి. ఆర్. గారు ఊహిస్తున్నారు.

గవర్నరుకు సర్ విజయ కృతజ్ఞత

బెజవాడ, మార్చి 29:

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయగారు రాజమండ్రినుంచి కలకత్తా మెయిలులో నిన్న రాత్రి బెజవాడవచ్చారు. ఆంధ్రమహాసభ వార్షిక సమావేశాన్ని బెజవాడలో జరపడానికి అనుమతి నిచ్చినందుకు మదరాసు గవర్నరుకు కృతజ్ఞతను తెలుపుకు సర్ విజయగారు నిన్న రాజమండ్రి సంచేయాలాగు పత్రికప్రకటన చేశారు

గవర్నరుగారు అధికమైన రాజనీతితోను ఉదారభావంతోను యీలాగు నిర్ణయించినందుకు నేను వారిని అభినందిస్తున్నాను గవర్నరుగారు చేసిన యీ నిర్ణయంవల్ల ఆంధ్రుల కందరికీ కూడా ఆశా, విశ్వాసం, సంతృప్తి కలిగాయి.

నాగపూరు ప్రయాణం

ఈవారాన్నే సర్ విజయగారు బెజవాడనుంచి సాయంకాలం గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసులో నాగపూరు వెళ్లారు. నాగపూరునుంచి శాఖీ వెళతారు. (అ ప్రె.)

ఎ. ఆర్. పి. స్కీములో మార్పు

మదరాసు, మార్చి 30:

ప్రస్తుత పరిస్థితుల ననుసరించి ఇండియా-ప్రభుత్వమువారు సూచించినప్రకారం దేశరక్షణ విధానమునందు మదరాసు ప్రభుత్వమువారు కొన్ని మార్పులనుచేయు నిశ్చయించిరి. సేలం, ఉదగమండలం, కంచీపురం పురములందు ఎ. ఆర్. పి విధానం పూర్తిగ నిలిపివేయబడును. కోస్తాకు చెందిన పురములందు మాత్రం దేశరక్షణ విధానమునందు మార్పు లుండవు. కోస్తాకు దూరంగానుండు యితరపూర్లలో యేర్పాటులను గూర్చి సివిలు డిఫెన్సు కమిషనరు వాటిని వేడివేగం పరిశీలించి, ఆయాచోట్ల సైనికర్గిక పరిస్థితులననుసరించి మార్పు లవసరముంటే సూచింపగోరబడెను.

మదరాసులోని ఫైరు స్టేషను తగ్గించబడదు. ఇది శాంతి సమయములోగూడ పనికి వచ్చునట్లు స్థిరమగు ఏర్పాటులు చేయబడునని తెలియుచున్నది.

ఉద్యోగమార్పులు

